Estd. 1938

# ఆంధ్రప్రభ

Andhraprabha

Journalism first!

స్మార్ట్ ఎడిషన్

Evening 6 pm

తెలంగాణ • ఆంధ్రప్రదేశ్

గురువారం 26-10-2023



## షిరిడీలో ప్రధాని

### సాయినాథుడి సేవలో మోదీ

షిర్డీ (ప్రభ న్యూస్): భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం షిర్డీ సాయిబాబా దర్శనం చేసుకున్నారు.. ఉదయం షిర్డీకి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు.. అనంతరం మోదీ బాబాని దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా మోదీని సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ప్రధాని వెంట మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్, చంద్రశేఖర్ బవాన్కులే ఉన్నారు.



కొడంగల్‌కు రా.. కొడవలితో రా.. గాంధీ బొమ్మకు వద్దకు రా.. అని సవాళ్లు విసురుతున్నారు. ఇది రాజకీయం అవుతుందా? దీన్ని రాజకీయం అనుకోవచ్చునా? అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. కేసీఆర్ దమ్ము ఏంటో ఇండియా అంతా చూసింది. మీరంతా కేసీఆర్ దమ్ము.. ఆ దమ్ము, ఈ దమ్ము గట్టిగా బయల్లెలుతే దుమ్ము దుమ్ము లేస్తది. లెవ్వాలి.. అని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన సమయంలో కన్పించని వారంతా ఇవ్వాల దమ్ముందా.. రా! అంటూ సవాళ్లు చేస్తున్నారని సీఎం కేసీఆర్ మండిపడ్డారు.

2లో..

## ఈ సిపాయిలంతా.. అప్పుడేరీ?

### దమ్ముందా రా.. అంటే అర్థం ఏంటిది

- కాంగ్రెస్, బీజేపీ నేతలపై కేసీఆర్ ఫైర్
- 24 ఏండ్ల సంది దమ్ము లేకుంటేనే పోరాటం చేస్తున్నమా?
- రాజకీయం అంటే ఇలాంటి సవాళ్లేనా
- ఇంతకాలం నా పోరాటం సాగింది..

**ఇక చేయాల్సిందే ప్రజలే.. ఆగం కావద్దు, గాయి గాయి కావద్దు**

- ఆలోచించి సరైనోళ్లకు ఓటు వేయాలి
- రైతు బంధు ఆలోచన నాదే.. ఏటా పెంచుకుంట పోదాం

**దేశ ప్రధాని మోదీ రాష్ట్రంలోనే 24 గంటల కరెంటు లేదు**

- తెలంగాణలో మాత్రమే ఇస్తున్నాం
- అచ్చంపేట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



2లో..

## కేసీఆర్ పథకాలపై కుట్ర

### రైతుబంధు వద్దంట ఈసీకి ఫిర్యాదులు

- నిలిపివేయాలని ఈసీకి ఫిర్యాదు దారుణం
- దుర్మార్గానికి పరాకాష్ఠ.. అది రద్దుల పార్టీ
- బీజేపీతో మ్యాచ్ ఫిక్సింగ్
- ప్రజలు ఉద్యమించి, తిరగబడాలి
- ఆ పార్టీ అభ్యర్థులను నిలదీయండి
- కాంగ్రెస్‌పై మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం



2లో..

## 100 సీట్లలో.. గెలుస్తాం

### మళ్లీ అధికారం మాదే..

- ఈ ఎన్నికలు రాహుల్ v/s రైతులు
- బీజేపీకి అస్సలు స్కోప్ లేదు
- గాంధీలపై విశ్వసనీయత లేదు
- మీడియాతో ఎమ్మెల్సీ కవిత చిట్‌చాట్

ఎమ్మెల్సీ కవిత మీడియాతో చిట్ చాట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో మళ్లీ అధికారం తమదేనన్నారు. వంద సీట్లతో సర్కారు ఏర్పాటు చేస్తామన్నారు. కేసీఆర్ పథకాల సృష్టికర్త అని.. ఇతర పార్టీల మేనిఫెస్టోను కాపీ కొట్టాల్సిన అవసరం తమకు లేదన్నారు. ఇక కేసీఆర్ పై ఎవరు పోటీ చేసినా ఓటమి తప్పదన్నారు. బీజేపీకి తెలంగాణలో స్కోప్ లేదని, ప్రజల్లో విశ్వసనీయత లేదన్నారు. గాంధీలకే లేని గ్యారంటీ, ప్రజలకేం ఇస్తారని కవిత ఎద్దేవా చేశారు.

## కంట్రోల్.. చేయండి

### వాళ్లంతా కేసీఆర్ ఆర్మీ!

### ఈసీకి కంప్లెయింట్ చేసిన కాంగ్రెస్ నేతలు

- ఎన్నికల నియామావళి ఉల్లంఘిస్తున్నారు
- డీజీపీ అంజనీకుమార్, సీనియర్ ఐపీఎస్ స్టీఫెన్‌ని బదిలీ చేయాలి
- సీఎంవోలో స్మితా సబర్వాల్‌ని కూడా ట్రాన్స్‌ఫర్ చేయాలి

**కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి నిధులు సమీకరిస్తున్న అధికారులు**

- ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్‌తో ఎలక్షన్ ఫండ్ రైజింగ్ జరుగుతోంది..
- రిటైర్డ్ అధికారులు ప్రైవేటు ఆర్మీలా వ్యవహరిస్తున్నారు
- ఈసీకి ఫిర్యాదు చేసిన అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రేవంత్, ఉత్తమ్

3

ఎన్నికల నియామావళిని బీఆర్ఎస్ ఉల్లంఘిస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ విషయమై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టు కాంగ్రెస్ నేతలు చెప్పారు. గురువారం టీపీసీసీ చీఫ్ రేవంత్, పీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్.. పలువురు పార్టీ నేతలతో కలిసి న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ కు మద్దతిస్తున్న అధికారులకు ఎన్నికల విధులు అప్పగించవద్దని ఈసీకి కంప్లెయింట్ చేశామన్నారు. అధికారిక భవనాల్లో రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలని, కొంతమంది రిటైర్డ్ అధికారులు కేసీఆర్ ప్రైవేటు ఆర్మీలా వ్యవహరిస్తున్నారన్నారు. డీజీపీతో పాటు మరికొంతమంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను మార్చాలన్నారు.



## బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ కూచుకుళ్ల రాజీనామా

### ప్రియాంక సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్న దామోదర్ రెడ్డి

3లో..

ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఫ్యాక్స్ ద్వారా లేఖను అధిష్ఠానానికి పంపించారు. 31న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.



6లో..

## ఎవరైతే.. బెటర్!

### గెలుపుగుర్రాల కోసం సెర్చ్

- తెలుగుదేశం, జనసేన పార్టీల వేర్వేరు సర్వేలు
- నియోజక వర్గాల్లో బలాబలాల అంచనాలతో నివేదికలు
- జనసేన పొత్తుతో ఏపీలో మారిన సమీకరణాలు

## సామాజిక సాధికారతతోనే సంక్షేమ సాధన

### అన్ని వర్గాలకూ చేరిన సంక్షేమం

4లో..

- ఇచ్ఛాపురంలో సామాజిక సాధికార యాత్ర ప్రారంభం
- మీడియాతో వైస్సార్సీపీ ముఖ్య నాయకులు

